



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 298 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 15-02-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00

## హంగ్ మున్సిపాలిటీలపై
# కాంగ్రెస్ నజర్

### తెలంగాణలో మారుతున్న సమీకరణాలు

- మంత్రులు, పార్టీ నేతలతో సీఎం రేవంత్ సమీక్ష
- ఆయారామ్ గయారామ్‌ల హడావిడి
- సీఎం రేవంత్‌తో భేటీ అయిన వడ్డేపట్టి కౌన్సిలర్లు

**కనీసం 2 కైవసం చేసుకునేలా కసరత్తు**

హైదరాబాద్,

: మున్సిపల్ ఎన్నికల ఫలితాల తరవాత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మరోవైపు ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎంన్నికపై అనుసరించాల్సిన వ్యూహంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్రంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటని మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు.. -మిగతా 2 లో





## ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు

- మోదీ ప్రభుత్వం వాళ్ల ఇంటికెళ్లి కొట్టింది
- కేంద్ర హోమంత్రి అమిత్ షా విమర్శలు

న్యూఢిల్లీ,

కేంద్ర హోమంత్రి అమిత్‌షా శనివారం కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సర్జికల్? స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పిందని వ్యాఖ్యానించారు. 2019 ఫిబ్రవరి 14 జరిగిన పుల్వామా ఉగ్రదాడిని ఉటంకిస్తూ, ప్రతీకారం తీర్చుకునే కొత్త సంప్రదాయానికి మోదీ శ్రీకారం చుట్టారని షా పేర్కొన్నారు. యూపీఏ పాలనలో పాకిస్థాన్ ఉగ్రవాదులు, భారత సైనికులపై తీవ్ర స్థాయిలో దాడులు జరిపారని ఆరోపించారు. కానీ మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన సైనికులు, శత్రువుల భూభాగంలోకి చొచ్చుకెళ్లి ఉగ్రవాదులను అంతమొందించారని చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని కారైకల్‌లో జరిగిన బీజేపీ బహిరంగ సభలో అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పుల్వామా ఉగ్రదాడిలో మరణించిన 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లకు నివాళులర్పించారు. -మిగతా 2 లో



## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

- ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే
- అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా -మిగతా 2 లో



## వింటర్ ఒలింపిక్స్‌లో వింత కష్టం..

- మంచు కొండల్లో కండోమ్స్ కొరత
- మూడు రోజుల్లోనే 10 వేల స్టాక్ 'క్లీన్ స్వీప్'.. అవాక్కైన నిర్వాహకులు
- మైనస్ డిగ్రీల చలి.. అథ్లెట్ల 'వేడి'కి స్టాక్ ఫ్రీజ్: నెటిజన్ల చమత్కారాలు
- అంచనాలను మించిన 'ఇండోర్ యాక్టివిటీస్'.. ..... హుటాహుటిన కొత్త స్టాక్ ఆర్డర్
- పతకాల వేట పక్కనపెట్టి.. కండోమ్స్ స్టాక్‌పైనే ఇప్పుడు హాట్ డిస్కషన్!

న్యూఢిల్లీ


ఇటలీ వేదికగా జరుగుతున్న వింటర్ ఒలింపిక్స్‌లో ఇప్పుడు పతకాల వేట కంటే మరో అంశం హాట్ టాపిక్‌గా మారింది. క్రీడా గ్రామంలో అథ్లెట్ల కోసం ఏర్పాటు చేసిన కండోమ్స్ నిండుకోవడంతో నిర్వాహకులు తలపట్టుకుంటున్నారు. ఊహించిన దానికంటే ముందే స్టాక్ 'క్లీన్ స్వీప్' అవ్వడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

**అసలేం జరిగింది?**

సాధారణంగా ఒలింపిక్ క్రీడల్లో అథ్లెట్ల ఆరోగ్య భద్రత దృష్ట్యా నిర్వాహకులు ఉచితంగా కండోమ్స్‌ను పంపిణీ చేస్తుంటారు. ఈ వింటర్ ఒలింపిక్స్ కోసం దాదాపు 10,000 కండోమ్స్‌ను అందుబాటులో ఉంచారు. అయితే, ఆటలు మొదలైన కేవలం మూడు రోజుల్లోనే ఆ స్టాక్ మొత్తం -మిగతా 2 లో

## క్యాన్సర్ రోగులకు భారీ ఊరట

- దేశవ్యాప్తంగా డే కేర్ సెంటర్లు
- రాష్ట్రాల జిల్లా ఆసుపత్రుల్లో ఏర్పాటు
- రాబోయే మూడేళ్లలో అందుబాటులోకి
- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం




న్యూఢిల్లీ,

క్యాన్సర్ రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేళ్లలో ఈ కేంద్రాలను నెలకొల్పనుండగా, 2025–26 ఆర్థిక సంవత్సరంలోనే 200 కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్ణయంతో కీమోథెరపీ -మిగతా 2 లో

## దేశంలోనే తొలి 'అండర్‌వాటర్ రోడ్ కం రైల్ టన్నెల్'

### కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

- బ్రహ్మపుత్ర నది కింద మెగా ప్రాజెక్టు: రూ. 18,662 కోట్ల కేటాయింపు
- 6 గంటల ప్రయాణం.. ఇకపై కేవలం 20 నిమిషాల్లోనే!
- గోపూర్-నుమాలిఘుడ్ మధ్య తగ్గనున్న 200 కిలోమీటర్ల దూరం
- ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి మైలురాయి
- వ్యాపార, వాణిజ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం



న్యూఢిల్లీ

దేశంలో మొదటిసారి అండర్ వాటర్ రోడ్ కం రైల్ టన్నెల్ నిర్మాణం కాబోతుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అసోంలో చేపట్టనున్న అండర్ వాటర్ ట్విన్ ట్యూబ్ రోడ్ కం రైల్ టన్నెల్ ప్రాజెక్ట్‌కు రూ.18,662 కోట్లు (2.5 బిలియన్ డాలర్లు) ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల కమిటీ (సీసీఈఏ) అంగీకరించింది. త్వరలో అసోం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బ్రహ్మపుత్ర నదిపై గోపూర్-నుమాలిఘడ్ మధ్య ఈ ప్రాజెక్టు చేపడుతారు.ఈ ప్రాజెక్టు ప్రధానంగా అసోం ప్రగతితోపాటు ఇతర రాష్ట్రాల అభివృద్ధికి ఉపయోగపడనుందని కేంద్రం తెలిపింది. రవాణా ఖర్చులు తగ్గడం, వేగవంతమవడం, సామాజిక-ఆర్థిక ప్రగతికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుంది. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, ఇతర ఈశాన్య రాష్ట్రాలకు మేలు జరుగుతుంది. ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) మోడల్‌లో దీన్ని నిర్మిస్తారు. -మిగతా 2 లో

## తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

- గూడె బేల్లూరు - మహబూబ్‌నగర్ నాలుగు లైన్ల రోడ్డు
- 3,175 కోట్ల ఖర్చుతో నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం





న్యూఢిల్లీ,

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే కర్ణాటకలోని గూడె బేల్లూరు– తెలంగాణలోని మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ. 3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీర రహదారి 167 కింద సుమారు 80 కి.మీ మేర ఈ రోడ్డు నిర్మాణం కానుంది. రాయచూర్, నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్ నగర్ మీదుగా హైదరాబాద్‌కు ఉన్న ఈ కనెక్టివిటీకి ఈ కొత్త నాలుగు లైన్‌ల హైవేను అటాచ్ చేస్తూ నిర్మాణం చేపట్టనున్నారు.దీంతో పాటు హైదరాబాదు పనాజీ -మిగతా 2 లో

## కరీంనగర్ మేయర్ పీఠం
# బీజేపీదే

### కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం

- ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలుప్రతి ఎన్నికల్లోను కాంగ్రెస్,
- బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుంది
- కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉంది
- కేంద్రమంత్రి బండి సంజయ్




హైదరాబాద్

అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజెక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా -మిగతా 2 లో



## దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

- ఈశాన్య ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తున్నాం!
- అసోంకు కీలకం కానున్న రాబోయే ఐదేళ్లు
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,

కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్ నుంచి వేరు చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్ 'ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్'గా మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు -మిగతా 2 లో




## 16న ఏపీకి వస్తున్న బిల్‌గేట్స్

- బిల్ గేట్స్‌ను 3 సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే'
- తొలిసారి హైటెక్ సిటీ (హైదరాబాద్) కోసం, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం బిల్ గేట్స్‌ను రప్పించా
- ఆరోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో సంజీవని పథకం రూపొందుతోంది

అమరావతి,

: మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 16న సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం అమరావతిలో పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన భేటీలో సీఎం చంద్రబాబు ఈ విషయం వెల్లడించారు. 'ఎల్లుండి అమరావతికి బిల్ గేట్స్ వస్తున్నారు. బిల్ గేట్స్‌ను 3 సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే' అని సగర్వంగా ప్రకటించారు. తొలిసారి హైటెక్ సిటీ (హైదరాబాద్) కోసం, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం గేట్స్‌ను రప్పించానని, ఇప్పుడు సంజీవని పథకం కోసం పిలిపిస్తున్నామని వివరించారు. -మిగతా 2 లో

# వింటర్ ఒలింపిక్స్‌లో వింత కష్టం..

మొదటి తరువాయి

ఖాళీ అయిపోయింది. సుమారు 90 దేశాల నుంచి వచ్చిన 2900 మంది అథ్లెట్లు ఈ క్రీడా గ్రామంలో ఉంటున్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో లక్షల సంఖ్యలో పంపిణీ చేసినా రాని ఇబ్బంది, ఇక్కడ మాత్రం కేవలం మూడు రోజుల్లోనే ఎదురైంది. బయట మైనస్ డిగ్రీల చలి ఉండటంతో, అథ్లెట్లు 'వేడి' కోసం ఇండోర్ యాక్టివిటీస్‌పై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారని సోషల్ మీడియాలో నెటిజన్లు చమత్కరిస్తున్నారు. మరోవైపు స్టాక్ అయిపోవడంతో ఇప్పుడు హుటాహుటిన కొత్త స్టాక్ తెప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. గతంలో జరిగిన వేసవి ఒలింపిక్స్‌లో అంచనాలకు తగ్గట్టుగా ఏర్పాట్లు ఉండేవి. కానీ వింటర్ ఒలింపిక్స్‌లో మాత్రం అథ్లెట్ల ఉత్సాహం నిర్వాహకుల అంచనాలను మించిపోయింది. "మంచు కంటే ముందే స్టాక్ ఫ్రీజ్ అయిపోయింది" అంటూ క్రీడా వర్గాల్లో జోకులు పేలుతున్నాయి.

## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

మొదటి తరువాయి

గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఈ-ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

# క్యాన్సర్ రోగులకు భారీ ఊరట

మొదటి తరువాయి

వంటి కీలక చికిత్సలు రోగుల నివాస ప్రాంతాలకు దగ్గరగా అందుబాటులోకి రానున్నాయి. క్యాన్సర్ చికిత్స కోసం రోగులు నెలల తరబడి ఎన్నోసార్లు ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు కీమోథెరపీ కోసం నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు ప్రయాణించడం శారీరకంగా, ఆర్థికంగా పెనుభారంగా మారుతోంది. ప్రయాణం, బస, ఆహారం, రోజువారీ వేతనం కోల్పోవడం వంటి ఖర్చులు కుటుంబాలను కుంగదీస్తున్నాయి. కీమోథెరపీ తీసుకునే రోగులు బలహీనంగా ఉండటంతో, వారికి సహాయకులు తోడుగా వెళ్లాల్సి రావడం అదనపు భారం. ఈ ఇబ్బందులను దూరం చేసేందుకే ప్రభుత్వం జిల్లాస్థాయిలో ఈ డే కేర్ కేంద్రాలను ప్రారంభిస్తోంది. ఈ కేంద్రాల ఏర్పాటుకు ముందు ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిసి లోటుపాట్లపై అధ్యయనం చేసింది. క్యాన్సర్ కేసుల సంఖ్య, రోగుల భారం, మౌలిక సదుపాయాల లభ్యత ఆధారంగా జిల్లాలను ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లాల్లోని వైద్యులు, నర్సులకు ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రాల్లో 4 నుంచి 6 వారాల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కీమోథెరపీ మందుల మోతాదు, దుష్ప్రభావాల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల ఎదుర్కోవడం, మందుల భద్రత వంటి అంశాల్లో వారికి శిక్షణనిచ్చారు. ఈ కేంద్రాల ద్వారా అవసరమైన కీమోథెరపీ మందులను ఉచితంగా అందించనున్నారు. క్యాన్సర్ చికిత్సలో మందుల ఖర్చు అధికంగా ఉండే నేపథ్యంలో ఈ నిర్ణయం రోగులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. మందుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం సరఫరా వ్యవస్థను కూడా బలోపేతం చేస్తోంది.

# దేశంలోనే తొలి 'అండర్‌వాటర్ రోడ్ కం రైల్ టన్నెల్'

మొదటి తరువాయి

ఇది ఎన్‌హెచ్15, ఎన్‌హెచ్ 715 మధ్య 33.7 కిలోమీటర్ల మేర ఉండనుంది. ఈ ప్రాజెక్టు నాలుగు ప్రధాన రైల్వే స్టేషన్లను, అలాగే రెండు ప్రధాన ఎయిర్‌పోర్టులను, రెండు జల రవాణా మార్గాలను కలుపుతుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా సగటున ఒక వ్యక్తికి 80 లక్షల రోజులపాటు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి దొరుకుతుంది. ఈ ప్రాంతాల పరిధిలో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు పుంజుకునేందుకు దోహదపడుతుంది. దీనిలో రెండు వేర్వేరు టన్నెల్స్ ఉంటాయి. ఒకటి రోడ్డు రవాణా కోసం. ఇంకోటి రైళ్ల కోసం. మొత్తం నాలుగు లేన్లుగా నిర్మాణం చేపడతారు. అలాగే దీని నిర్మాణం పూర్తైతే గోపూర్-నుమాలిఘడ్ మధ్య రవాణాకు దూరం 240 కిలోమీటర్ల నుంచి 34 కిలోమీటర్లకు తగ్గుతుంది. అంటే.. ఆరు గంటల ప్రయాణానికి 20 నిమిషాలే పడుతుంది.

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

మొదటి తరువాయి

కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సైతం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దమాసియా బిటాడ నర్సాపూర్మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి 4,584 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే గోతి- త్రిమ్బక్ -- పాల్గర్ సెక్షన్ అభ్రిడేషన్ కోసం 3320 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. అలాగే రూ. 2,254 కోట్లతో నోయిడా మెట్రో ఆక్వా లైన్ 11.6 కిమి పొడిగింపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నోయిడా బొటానికల్ గార్డెన్ నుంచి నోయిడా సెక్టార్ 142 వరకు మెట్రో లైన్ పొడిగింపునకు నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. అలాగే రూ. లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్ కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రాష్ట్రాలకు రుణసాయం చేయాలని నిర్ణయించింది. స్టార్టప్ ఇండియా ఫండ్ 2.0 కి 10 వేల కోట్ల కేటాయింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత 13.3 లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర ఆమోదం తెలిపింది. 2024 లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 1,89,601 కోట్లతో 49 రైల్వే ప్రాజెక్టులకు , రూ. 2,48,053 కోట్లతో 24 జాతీయ రహదారుల ప్రాజెక్టులును కేంద్రం చేపట్టింది. అలాగే రూ. 1,15,406 కోట్లతో 9 మెట్రో ప్రాజెక్టులు, రూ. 7,339 కోట్లతో నాలుగు నూతన ఎయిర్పోర్టుల నిర్మాణానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది.రూ. 1,45,945 కోట్లతో పోర్టు నిర్మాణానికి, రూ. 6,811 కోట్లతో రెండు రోప్ వే ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్రం చేపట్టింది. అలాగే 3 హైడ్రో ప్రాజెక్టులకు గాను బడ్జెట్‌లో రూ. 28,432 కోట్ల నిధులను కేటాయించింది. అంతేకాకుండా రూ. 28,602 కోట్లతో 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలకు అమోదం తెలిపింది. పీఎం ఆవాస్ యోజనకు కింద రూ. 5,36,137 కోట్లు కేటాయింపు చేసింది.

# ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు

మొదటి తరువాయి

పుల్వామా ఉగ్ర దాడిలో ప్రాణాలు అర్పించిన సైనికులకు నివాళులు అర్పిస్తున్నాను. కాంగ్రెస్ పాలనలో, పాకిస్థాన్ ఉగ్రవాదులు ప్రతిరోజూ మన సైనికులపై దాడి చేసేవారు. దీనిపై దేశ ప్రధానమంత్రి, హోంమంత్రి లేదా రక్షణ మంత్రి నుంచి ఎటువంటి స్పందన ఉండేది కాదు. కానీ పుల్వామా దాడికి ప్రతీకారంగా మోదీ ప్రభుత్వం వైమానిక దాడులు చేసింది. పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించి, ఉగ్రవాద స్థావరాలను మట్టికరిపించింది. ప్రధాని మోదీ హయాంలో మొదట సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చిందని అన్నారు. మరోవైపు, పుదుచ్చేరిలోని బీజేపీ బహిరంగ సభలో పాల్గొన్న అమిత్? షా ఆ ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు రావడానికి రెండు లక్ష్యాలు ఉన్నాయని? షా పేర్కొన్నారు. అందులో మొదటిది మోదీ, రంగ స్వామి నాయకత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచడానికని, రెండోది అవినీతి శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న UPA - INDI కూటమిల ముసుగును



బయటపెట్టడానికని షా వ్యాఖ్యానించారు. ఐదు సంవత్సరాల క్రితం, పుదుచ్చేరి ప్రజలు ప్రధాని మోదీ, రంగస్వామి నాయకత్వంలో ఇక్కడ ఎన్?డీఏ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. భారత్?ను సుసంపన్నంగా, సురక్షితంగా మార్చడానికి ప్రధాని మోదీ కృషి చేశారు. పుదుచ్చేరి ప్రజలు ఎన్?డీఏ, బీజేపీ, రంగస్వామి, ప్రధాని మోదీపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో, పుదుచ్చేరి ప్రజలు 44% ఓట్లను గెలుచుకుంది. కానీ ఈసారి బీజేపీ, ఏఐఎన్?ఆర్?సీ, ఏఐఏడీఎంకే కూటమి 60% ఓట్లతో సీట్లను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే పుదుచ్చేరిలో ఎన్?డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధానంగా మూడు పనులు చేసింది. అందులో మొదటిది అవినీతిని అంతం చేయడం, రెండోది పుదుచ్చేరిని స్వయంప్రతిపత్తి కలిగిన కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం, మూడోది పుదుచ్చేరికి రాజకీయ స్థిరత్వాన్ని తీసుకురావడం వంటి పనులు చేసింది." అని అమిత్? షా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, 2019 ఫిబ్రవరి 14న జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. జవాన్ల ప్రాణ త్యాగాన్ని భారత్ ఎన్నటికీ మరిచిపోదన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టే మన భద్రతా దళాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద శత్రువని, దానిని పూర్తిగా నిర్మూలించేందుకు భారత్ కట్టుబడి ఉందని మోదీ పేర్కొన్నారు.

# హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్

మొదటి తరువాయి

తదుపరి కార్యాచరణపై చర్చించారని సమాచారం. ప్రధానంగా 38 హంగ్ మున్సిపాలిటీలపై చర్చ జరగనుంది. వీటిలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునేలా మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. 20కిపైగా హంగ్ మున్సిపాలిటీలు 'హస్త'గతం అవుతాయని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ సమావేశానికి పలువురు సీనియర్ నేతలూ హాజరయ్యారు. ఇకపోతే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల్లో గెలిచిన పలువురు స్వతంత్ర అభ్యర్థులు తమకు నచ్చిన పార్టీల్లో చేరుతున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ లావణ్య, ఇస్నాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ రాహుల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు నారాయణపేట పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ భాజపాలో చేరారు. హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకొన్నారు. నారాయణపేటలో మొత్తం 24 స్థానాలకు భాజపా 11 స్థానాలు గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థి చేరికతో భాజపా సభ్యుల సంఖ్య 12కి చేరింది. దీంతో నారాయణపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు కీలకం కానుంది. ఇప్పటికే బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, భాజపాకు చెందిన ఒక కౌన్సిలర్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అక్కడ మొత్తం 34
స్థానాలు ఉండగా.. కాంగ్రెస్‌కు 14, బీఆర్ఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం దక్కాయి. దీంతో ఆ పార్టీ బలం 17కు చేరింది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన 8 మంది కౌన్సిలర్లు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కౌన్సిలర్లు కుర్వ పావని, శారద, మంజుల, యుగేందర్‌రెడ్డి, దేవమ్మ, విజయ్‌భాస్కర్, జయశ్రీ, తిమ్మప్ప నగరానికి చేరుకొని సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తాము కాంగ్రెస్ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి పార్వర్డ్ బ్లాక్ ద్వారా పోటీ చేసింది. అయితే అభివృద్ధికి సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

మొదటి తరువాయి

ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్ వందే భారత్ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదు. ఆ రాష్ట్ర వృద్ధి ప్రయాణాన్ని చాయ్ నుంచి చిప్స్ వరకు చూడవచ్చుని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2+ స్కామ్ కూడా వచ్చిందని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో ఎయిమ్స్‌ల గురించి పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అసోంలో హింస, వేర్పాటువాదం ఉండేదన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలో ఎన్?డీఏ సర్కార్ శాంతి, శ్రేయస్సు, వేగవంతమైన అభివృద్ధి అనే సంకల్పంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఒకప్పుడు బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన అసోంలో ఇప్పుడు శాంతి



నెలకొందన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఈశాన్య ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిందని మోదీ మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తుందని అన్నారు. అసోంలో మౌలిక సదుపాయాల పెంపుదలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాంగ్రెస్ భారత్‌ను ఒక దేశంగా పరిగణించడానికి కూడా నిరాకరిస్తుందని, భారతమాత పట్ల కనీస గౌరవం కూడా చూపదని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తగా ఉండటం తన జీవితంలోని గొప్ప గౌరవం అన్నారు. "2014 నాటికి దేశంలో కేవలం 6 ఎయిమ్స్‌లు మాత్రమే ఉన్నాయి. ఆ ఏడాదే దేశానికి సేవ చేసే అవకాశాన్ని ప్రజలు నాకు ఇచ్చారు. ఆ తర్వాత కాలంలో ఎయిమ్స్‌ల సంఖ్య భారీగా పెరిగింది. బీజేపీ సర్కార్ గువాహటిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. నిన్ననే 'పీఎం-రాహత్' పథకానికి ఆమోదం తెలిపాం. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా, ఎవరైనా ప్రమాదంలో గాయపడితే కేంద్ర ప్రభుత్వం రూ. 1.5 లక్షల వరకు ఉచిత చికిత్సను అందిస్తుంది. గత 11 ఏళ్లలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం అసోంకు కేంద్ర ప్రభుత్వం రూ. 5.5 లక్షల కోట్లకు పైగా నిధులను కేటాయించింది. ఈశాన్య ప్రాంతాల కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాం. కనెక్టివిటీ పెరిగే కొద్దీ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇటీవల గువాహటిలో పరీక్ష పే చర్చ కార్యక్రమం జరిగింది. బ్రహ్మపుత్ర నదిపై క్రూయిజ్‌లో విద్యార్థులతో నేను చర్చించాను. రాబోయే ఐదేళ్లు అసోంకు చాలా కీలకం." అని మోదీ పేర్కొన్నారు. అసోం అభివృద్ధిలో, ప్రజల జీవితాల్లో బ్రహ్మపుత్ర నదిది ప్రముఖ పాత్ర అని మోదీ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో బ్రహ్మపుత్ర నదిని దాటడం ఎల్లప్పుడూ పెద్ద సవాలుగా ఉండదేదని ఆరోపించారు. దాదాపు 7 దశాబ్దాల పాలనలో ఆ పార్టీ బ్రహ్మపుత్ర నదిపై కేవలం 3 వంతెనలను మాత్రమే నిర్మించాయన్నారు. గత 10-11 ఏళ్లలో బీజేపీ సర్కార్ బ్రహ్మపుత్ర నదిపై ఐదు పెద్ద వంతెనలను పూర్తి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ అసోంకు సమస్యలను మాత్రమే ఇచ్చిందని, బీజేపీ మాత్రం వాటికి పరిష్కారాలను చూపిందన్నారు.

## కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీదే

మొదటి తరువాయి

దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ. 1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా? అని నిలదీశారు. వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

## 16న ఏపీకి వస్తున్న బిల్‌గేట్స్

మొదటి తరువాయి

ఆరోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో సంజీవని పథకం రూపొందుతోంది. బిల్ / మెలిండా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఈ పథకం ద్వారా గ్రామీణ ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్, మాతా శిశు సంరక్షణ వంటి అంశాల్లో పురోగతి సాధించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, సంజీవని పథకం అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 2025లో ప్రవేశపెట్టిన టెక్నాలజీ ఆధారిత ప్రజా ఆరోగ్య కార్యక్రమం. ఇది రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్'గా మార్చడం, ప్రతి పౌరుడికీ డిజిటల్ హెల్త్ రికార్డులు, ముందస్తు రోగ నిర్ధారణ, ఉచిత, సులభ వైద్య సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ హెల్త్ రికార్డులు: సంజీవని పథకం కింద ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్/డిజిటల్ హెల్త్ కార్డ్ ఇస్తారు. ఇందులో వైద్య పరీక్షలు, చికిత్స చరిత్ర, ప్రిస్క్రిప్షన్లు, ల్యాబ్ రిపోర్టులు, వ్యాక్సినేషన్ రికార్డులు స్టోర్ అవుతాయి. మొబైల్ ఫోన్ ద్వారా డాక్టర్ అపాయింట్‌మెంట్లు బుక్ చేసుకోవచ్చు. క్యాష్‌లెస్, పేపర్‌లెస్ మాత్రమే కాకుండా తక్షణ సాయం అందుతుంది. ప్రతి కుటుంబానికీ సంవత్సరానికి రూ. 2.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స (యూనివర్సల్ హెల్త్ కవరేజ్). అవసరమైతే ట్రస్ట్ ద్వారా అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ కోసం రూ. 25 లక్షల వరకు సాయం అందించనున్నారు. ముందుగానే రోగాలను గుర్తించడం. ఉదాహరణకు 30 ఏళ్లు దాటిన వారికి, హై-రిస్క్ కేసులకు స్క్రీనింగ్. రాష్ట్రవ్యాప్తంగా 72.73 లక్షల మందికి 42 రకాల వైద్య పరీక్షలు (రక్త పరీక్షలు, డయాబెటిస్, , గుండె సంబంధిత వంటివి) చేస్తారు.

# గడ్డి మందు తాగినవారిని సమయానికి ఆసుపత్రికి తీసుకువస్తే ప్రాణాలు కాపాడవచ్చు

## నెఫ్రాలజిస్టు రాంచందర్




**పెద్దపల్లి, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గడ్డి మందు (పారాకుట్) తాగిన వారిని 4--5 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకువస్తే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నెఫ్రాలజిస్టు రాంచందర్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో ఎండోసల్ఫాన్ మందుకు విరుగుడు ఉండటం వల్ల ఎక్కువ మందిని కాపాడగలిగాం. కానీ గడ్డి మందుకు విరుగుడు లేకపోవడం వల్ల మరణాలు అధికమవుతున్నాయి. అయితే సరైన సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలను రక్షించవచ్చు అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు మెడికవర్‌లో గడ్డి మందు తాగిన 200 మందికి చికిత్స అందించి, 52 మందిని కాపాడగలిగామని తెలిపారు. ప్రత్యేక ఫిల్టర్లు, అధునాతన చికిత్సలతో ఇది సాధ్యమవుతోందని వివరించారు. అలాగే, గడ్డి మందు తాగిన పేషెంట్‌ను తరలించే సమయంలో ఆక్సిజన్ ఇవ్వకూడదు. అది ఊపిరితిత్తుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది అని హెచ్చరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కిడ్నీ రాళ్ల సమస్యలు అధికంగా ఉన్నాయని, షుగర్, బీపీ ఉన్నవారు నడుం నొప్పిగా భావించి పేయిన్‌కిల్లర్స్ వాడటం వల్ల కిడ్నీలు దెబ్బతింటున్నాయని తెలిపారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే కిడ్నీ సమస్యల నుంచి బయటపడవచ్చని సూచించారు. ఈ సమావేశంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, జనరల్ ఫిజీషియన్ నాగరాజు, క్రిటికల్‌కేర్ నిపుణులు ఉపేందర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, బొంగోని హరీష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఆధ్వర్యంలో అవగాహన తరగతులు




**పెద్దపల్లి, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో నిర్వహించిన మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ శిక్షణ తరగతులు మూడవ రోజు ముగిశాయి. శనివారం జరిగిన కార్యక్రమంలో సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ భవాని విద్యార్థులకు ఆర్ట్ ఆఫ్ స్పీకింగ్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్ అంశాలపై అవగాహన కల్పించారు. పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు సాధించాలంటే ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలి, మాట్లాడే విధానం, గ్రూప్ డిస్కషన్ వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. మూడు రోజుల శిక్షణలో భాగంగా విద్యార్థులు లాంగ్వేజ్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్, జాబ్ ఆపర్చునిటీ, స్పీకింగ్ స్కిల్స్ నేర్చుకున్నామని, ఈ అవకాశాన్ని కల్పించిన కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మరియు ట్రైనర్ భవానికి ధన్యవాదాలు తెలిపారు. చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపి నైపుణ్యాలను పెంపొందించిన ట్రైనర్ భవానికి కళాశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు విద్యార్థులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే. రవీందర్, టాస్క్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కే. కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్‌లో ప్రతిపక్ష హోదాలో బీఆర్ఎస్




**కరీంనగర్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల ఫలితాలను గౌరవిస్తూ ప్రజల సమస్యలపై రాజీ పడకుండా ప్రతిపక్షంగా పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్ తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్పొరేషన్‌లో బీజేపీ సాధించిన 30 సీట్లలో 11 మంది మాజీ బీఆర్ఎస్ అభ్యర్థులే ఉన్నారని, ఇతర పార్టీల నేతలను చేర్చుకుని గెలవడం బీజేపీకి నైతిక విజయం కాదని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మున్సిపాలిటీల్లో బీజేపీ పరాజయం పాలవ్వడం కేంద్ర మంత్రి బండి సంజయ్ వైఫల్యమేనని ఎద్దేవా చేశారు. మేయర్ ప్రమాణ స్వీకారానికి ముందే బండి సంజయ్ ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ అవినీతిని ఆరోపించిన ఆయన, అదే పార్టీకి చెందిన వారిని బీజేపీలో చేర్చుకోవడంపై సమాధానం చెప్పాలని కోరారు. ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థికి భారీగా ఖర్చు చేశారని, ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు వెల్లడించాలన్నారు. కాంగ్రెస్--బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరిందని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా డివిజన్లలో బీఆర్ఎస్ అభ్యర్థులను లేకుండా చేస్తానని వ్యాఖ్యానించడం అభివృద్ధికి విరుద్ధమని అన్నారు. మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసిన టీటీడీ ఆలయ పనులు ఎందుకు ఆగిపోయాయో చెప్పాలని, నగరానికి ప్రత్యేక నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, పార్టీ కోసం శ్రమించిన వారికి అండగా ఉంటామని హరి శంకర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, తొంటి రాజేందర్, రాచకొండ నరేష్, అనుమల్ల ఉమా శంకర్, దూలం సంపత్ గౌడ్, నాగుల కిరణ్ కుమార్ గౌడ్, దుర్గం శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ 13వ డివిజన్ కార్పొరేటర్‌గా తెల్ల లక్ష్మి రమేష్ విజయంతో అంబరాన అంటిన సంబరాలు



**గన్నేరువరం, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 13వ డివిజన్ కార్పొరేటర్‌గా గన్నేరువరం గ్రామానికి చెందిన తెల్ల లక్ష్మి రమేష్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా గన్నేరువరం గ్రామంలోని ఆమె నివాసం వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తల్లిదండ్రులు తెల్ల భూమయ్య, లచ్చవ్వలను శాలువా కప్పి సత్కరించారు. విజయోత్సవంగా టపాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించారు. గ్రామస్తులు కార్పొరేటర్‌గా తెల్ల లక్ష్మి రమేష్ విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు తెల్ల రవీందర్, ఉపాధ్యక్షుడు మచ్చ బాలరాజు, బూర రామకృష్ణ, తెల్ల అంజయ్య, తెల్ల బక్కయ్య, బూర వెంకటేశ్వర్లు, బూర తిరుపతి, తెల్ల బాలయ్య, వేముల నాందేవ్, తెల్ల మహేందర్, తెల్ల అఖిల్, తెల్ల సంజీవ్, బూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ పురపాలక ఎన్నికలపై బీఆర్ఎస్ ప్రతినిధి విమర్శలు



**హుస్నాబాద్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని గెలిచిందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి ఆరోపించారు. నిజంగా ప్రజాస్వామ్య బద్ధంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని భావిస్తే, ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ రాజీనామా చేసి తిరిగి గెలవాలని ఆయన డిమాండ్ చేశారు. హుస్నాబాద్ పట్టణంలో అభివృద్ధి ఏమీ జరగలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారం శాశ్వతం కాదని గుర్తు పెట్టుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు కొన్ని వార్డుల్లో కొద్ది తేడాతో ఓడిపోయారని, అయినా నిరాశ చెందకుండా రాబోయే రోజుల్లో ప్రజల కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు.

## బీజేపీలో చేరిన కరీంనగర్ కార్పొరేషన్ ఇండిపెండెంట్ అభ్యర్థులు



**కరీంనగర్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించిన ఇద్దరు కార్పొరేటర్లు బీజేపీలో చేరారు. 39వ డివిజన్‌లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచిన మాసం గణేష్, 17వ డివిజన్‌లో విజయం సాధించిన వేముల కవిత కేంద్రమంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీ పార్టీకి చేరారు. ఈ చేరికలతో కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ బలం మరింత పెరిగిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ సమీక్ష సమావేశం



**అచ్చంపేట, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణతో పాటు డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, స్టాఫ్ నర్సులు, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి కి శివాలయాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి

**ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శివాలయాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారు లను ఆదేశించారు. నేటి మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తులు క్యూ లైన్లో క్రమ పద్ధతిలో దర్శించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేవాలయ పరిసరాల్లో షి టీమ్స్, సిసిఎస్ పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# మాథమాటిక్స్ విభాగంలో ఆర్. సుహాసినికి అరుదైన గౌరవం



**హుస్నాబాద్ నియోజకవర్గం, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గీతం విశ్వవిద్యాలయం మాథమాటిక్స్ విభాగంలో ఆర్. సుహాసిని తన పిహెచ్.డి. పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. నానోపార్టికల్స్‌తో కూడిన సాగే షీట్‌పై మాగ్నెటోహైడ్రోడైనమిక్ మైక్రోపోలార్ ద్రవ ప్రవాహం పై సంఖ్యా అధ్యయనం అనే అంశంపై అసోసియేట్ ప్రొఫెసర్ ఆర్. శ్రీనివాస్ రాజు పర్యవేక్షణలో ఆమె పరిశోధన సాగింది. న్యూటనియన్ కాని ద్రవ గతీశాస్త్రం, వేడి, ద్రవ్యరాశి బదిలీ అంశాల అధ్యయనానికి ఈ పరిశోధన గణనీయమైన తోడ్పాటు అందిస్తుందని పర్యవేక్షకుడు పేర్కొన్నారు. సుహాసిని పట్టుదల, కృషి, శాస్త్రీయ దృష్టి ఈ విజయానికి మూలమని ఆయన అభినందించారు. సిద్దిపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మాథమాటిక్స్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న సుహాసిని ఉద్యోగ బాధ్యతలతో పాటు పరిశోధనను సమానంగా కొనసాగించడం విశేషమని కళాశాల ప్రిన్సిపాల్ వి. సునీత అన్నారు. ఆమె విజయం విద్యారంగానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో భర్త ఎం. సిద్ధిరమేశ్వర్ నిరంతర ప్రోత్సాహం, మానసిక బలం అందించారని కుటుంబ సభ్యులు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ ఏ. దీప్తి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఘనంగా అభినందించారు.

## రైతు హరితహారం చెట్లు నరికివేతపై చెలరేగిన వివాదం







**హుస్నాబాద్ నియోజకవర్గం, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన వస్తాదుల విజయ్ భూమిలో టేకు చెట్లు సహా సుమారు 30--35 చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు వేర్లతో సహా నరికి వేయడం కలకలం రేపింది. అదేవిధంగా రోడ్డుకు ఆనుకొని ఉన్న హరితహారం చెట్లలో 10--15 చెట్లను కూడా ధ్వంసం చేసినట్లు రైతు తెలిపారు.స్థానికుల సమాచారం మేరకు ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీకి చెందిన వారు చెట్లను నరికి వేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. గ్రామపంచాయతీ, అటవీశాఖ అనుమతులు లేకుండా చెట్లను నరికి వేయడం పై రైతు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతు సొంత భూమిలో తన అనుమతి లేకుండా ఎలక్ట్రిక్ స్తంభాలు ఏర్పాటు చేయడం కూడా ఆయన ఆరోపించారు. రోడ్డు పక్కన భూమి ఉన్నప్పటికీ తన పొలంలో స్తంభం ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ పెద్దలు, రైతులు సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హరితహారం చెట్లను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రైతు పేర్కొన్నారు.

## ఉన్నత విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



**మానకొండూర్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉన్నత విద్యలో రాణించే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లోని సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహం బాలికలతో ఆయన మాట్లాడారు.విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత విద్య వారధి వంటిదని, పదో తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు కష్టపడి చదవాలని సూచించారు. పరీక్షలకు కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయుల సూచనలు తీసుకుని ప్రణాళికాబద్ధంగా చదవాలని ఆయన సూచించారు. గణితంలో ఎక్కువ మార్కులు సాధించే అవకాశాలు ఉన్నాయని, కానీ చాలా మంది విద్యార్థులు భయంతో వెనుకంజ వేస్తారని, సూత్రాలతో సాధన చేస్తే గణితంలో ఉత్తీర్ణత సాధించడం కష్టమేమీ కాదని చెప్పారు. విద్యార్థులు ఇప్పటికైనా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు.పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు రివార్డుతో పాటు బట్టలు అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## మేడ్చల్ జిల్లా హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ ఉపాధ్యక్షురాలిగా సూరారం కావేరి

**మల్కాజ్గిరి--మేడ్చల్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులుగా సూరారం కావేరిని నియమించినట్లు సంస్థ ఛైర్పర్సన్ డా. వ్యాసభట్ శ్రీవాణి చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సూరారం కావేరి మాట్లాడుతూ, "నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఛైర్పర్సన్ డా. శ్రీవాణి చౌదరికి, మా నియామకానికి కృషి చేసిన ప్రధాన కార్యదర్శి జట్ల పద్మావతికి కృతజ్ఞతలు. మానవ హక్కుల పరిరక్షణ కోసం మా శక్తి మేరకు పనిచేస్తాం. బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తాం" అని పేర్కొన్నారు.అలాగే, "సంస్థ అభివృద్ధికి సద్వ్యవస్థాపకతతో పనిచేస్తాం. హక్కులు భంగమయ్యే ప్రతిసారి ఫోరమ్ తరఫున గట్టిగా స్పందిస్తాం. ఈ నియామకం నా సామాజిక బాధ్యతను మరింత పెంచింది" అని అన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సూరారం కావేరికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు

**కరీంనగర్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే, టిపిసిసి ఎస్‌సి సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, ఎస్‌టిసి సెల్ అధ్యక్షుడు బానోతు శ్రవణ్ నాయక్, మైనారిటీ సెల్




అధ్యక్షుడు ఎండి తాజుద్దీన్ తో పాటు పలువురు నాయకులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ, సంజీవయ్య ఒక పేద కుటుంబం నుండి వచ్చి దళితుల అభివృద్ధి, ఔన్నత్యం కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అని, ఎలాంటి ఆస్తులు కూడబెట్టకుండా పేదరికంలో జీవించి ప్రజలకు సేవ చేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రిగా, కేంద్రంలో అనేకసార్లు మంత్రిగా, అలాగే రెండు సార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. సంజీవయ్యను ఆదర్శంగా తీసుకొని నేడు కాంగ్రెస్ పార్టీ పట్ల విధేయతతో పనిచేస్తున్న నాయకులు ఉన్నారని, ఆయన సేవలు తుది శ్వాస వరకు పార్టీకి అంకితం చేసిన ఉదాహరణగా నిలిచాయని కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.

# మాదిగలు చైతన్యవంతులై సంఘటిత శక్తిగా ఎదగాలి


### మాజీ మంత్రి నర్సింహులు

**కరీంనగర్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాదిగలు చైతన్యవంతులై సంఘటిత శక్తిగా ఎదగాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని ప్రతిమ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో మాదిగ మేధావుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన మాదిగ మహాశక్తి ఆత్మీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నర్సింహులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను ఎంఐఎం పార్టీ నేత అసదుద్దీన్ ఒవైసీ ప్రభావితం చేస్తున్నారని, అదే విధంగా 12 శాతం జనాభా కలిగిన మాదిగలు ఐక్యత సాధిస్తే ప్రభుత్వాలను, రాజకీయ పార్టీలను శాసించే స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. మాదిగ దండోరా ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలను గుర్తుచేసి, ఎస్సీ వర్గీకరణ సాధనలో వారి పాత్ర



మరువలేనిదని పేర్కొన్నారు. అమరుల స్మారక స్తూపం నిర్మించి, కుటుంబాలకు కోటి రూపాయలు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు తెలిపారు.టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములపై పూర్తి హక్కులు కల్పించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూతపడ్డ లెదర్ పార్కులను తిరిగి ప్రారంభించి, కొత్త లెదర్ పార్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. లీజుకు ఇచ్చిన స్థలాలను రద్దు చేసి ప్రభుత్వమే పార్కులను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.వరంగల్ మాజీ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ మాదిగలను ఏకతాటిపైకి తీసుకురావడమే ఈ సదస్సుల ఉద్దేశమని, ఓట్లను మన జాతి అభ్యర్థులకే వేసి రాజకీయ శక్తిగా మారాలని పిలుపునిచ్చారు. అనేక సంవత్సరాలుగా విడిపోయిన మాదిగలను ఒక తాటిపైకి తీసుకువచ్చి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ కనుకయ్య, ఎం. విజయ్ కుమార్, గజ్జెల స్వామి, పల్లెల వీరస్వామి, డాక్టర్ కె. శ్రీనివాస, బొంకూరు శంకర్, ఎం. దేవేందర్, బండా శ్రీనివాస్ తో పాటు మేధావులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, మాదిగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# భక్తుల కొంగుబంగారం.. మల్లన్న స్వామి







**-నేటి నుంచి మల్లికార్జునస్వామి బ్రహోత్సవాలు**
**--ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వాహకులు**

**కద్దాల్, ఫిబ్రవరి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
భక్తుల కొంగుబంగారంగా కొలివుదిన మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు కద్దాల్ మండల పరిధిలోని ఎక్వాయిపల్లి - ముద్విన్ గ్రామాల సమీపంలో మల్లన్న గుట్టపై వెలసిన మల్లికా ర్జునస్వామి ఆలయం సర్వం సిద్దమైంది. నేటి నుంచి ప్రారంభమై ఈ నెల 19వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఐదు రోజుల పాటు మల్లన్న నామస్మరణ మార్మోగనుంది. ఉత్సవాలకు ఆలయ నిర్వాహకులు ముమ్మరంగా



ఏర్పాట్లు చేస్తున్నారు. ఆహ్లాదభరితమైన వాతావరణంలో ఏటా మహాశివరాత్రికి ఉత్సవాలు నిర్వహించడం సంప్రదాయం. కద్దాల్ మండల ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలిరానున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు వసతులు కల్పించినట్లు ఆలయ ప్రధాన ధర్మకర్త ఎట్టయ్య యాదవ్ పేర్కొన్నారు.

**కార్యక్రమాల వివరాలు ఇలా..**
మహా శివరాత్రి సందర్భంగా గణపతి పూజ అనంతరం, పంచామృతంతో అభిషేకం, రాత్రికి శివ పార్వతుల కల్యాణోత్సవం, ఒగ్గుకథ, 16న తెల్లవారుజామున అగ్నిగుండాల మహో త్సవం, 17న ప్రత్యేక పూజలు, రాత్రికి రథోత్స వం. 18న ప్రత్యేక అర్చనలు, విశేషపూజలు, దోపోత్సవం, ఆదివారం చక్రతీర్థం, ఒగ్గుకథతో మల్లన్న ఉత్సవాలు ముగియనున్నాయి.

# గాదుగోని రవికుమార్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న రవీందర్

**నకిరేకల్ ఫిబ్రవరి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
నకరికల్లు నియోజకవర్గం కట్టంగూరు మండలం పరిధిలోని గ్రామ ఉప సర్పంచ్ గాదగోని రవికుమార్ గౌడ్ అయినటువంటి జన్మదిన వేడుకల్లో పాల్గొని వారికి శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మరియు వీరితో పాటు సర్పంచ్ వల్లపు శ్రీనివాస్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి మాజీ సర్పంచ్ జంజీరాల వెంకన్న చింతల రవీందర్ రెడ్డి వరికుప్పల లింగస్వామి వరికుప్పల విక్టర్ గాధగోని లింగయ్య చింతల అమృతారెడ్డి గడ్డి గొర్ల సైదులు ఆకుల రమేష్ ముషం యాదగిరి పందుల రమేష్ వెంకన్న కులసాని సతీష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# సీఎం కప్‌లో మెరిసిన చిన్నారి లక్షిత్



**గద్వాల్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సీఎం కప్--2026లో భాగంగా గద్వాల్ పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి అండర్-15 బాడ్మింటన్ పోటీల్లో చిన్నారి ప్రతిభ మెరిసింది. విన్నర్‌గా గద్వాల్‌కు చెందిన 14 ఏళ్ల వినూతన్ రెడ్డి నిలువగా, రన్నర్‌గా అలంపూర్ మండలం భీమవరం గ్రామానికి చెందిన 8 ఏళ్ల లక్షిత్ హారన్ రెడ్డి రాణించాడు. ఈ విజయంతో ఇద్దరూ గద్వాల్ జిల్లా తరపున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారని జిల్లా సీఎం కప్ స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ కృష్ణయ్య తెలిపారు.

## శివ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో రావాలి

**ఉపసర్పంచ్ ముంజం నరేష్**



**ఎలిగేడు, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల కేంద్రంలోని శ్రీ భవానీ రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఎలిగేడు గ్రామ ఉపసర్పంచ్ ముంజం నరేష్ పిలుపునిచ్చారు. ఉదయం నుంచి తెల్లవారుజాము వరకు అభిషేకాలు, అర్చనలు జరుగుతాయని, సాయంత్రం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శివ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గ్రామంలోని బ్రహ్మసూత్ర శివలింగాన్ని దర్శించడం మహాశివరాత్రి రోజున అదృష్టకరమని పేర్కొంటూ, గ్రామ ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎలిగేడు గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు

**సర్పంచ్ ప్రవీణ్**



**ఎలిగేడు, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ తెలిపారు. శనివారం ఆయన పలు వార్డుల్లో బోర్ పంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "గ్రామంలో పలు బోర్లను రిపేర్ చేయించడం జరిగింది. వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మధు, కార్తీక్, నరేందర్, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలం, రామేశ్వరం కు ప్రత్యేక బస్సులు




**షాద్‌నగర్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రహదారి రవాణా సంస్థ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. షాద్‌నగర్ డిపో నుండి శ్రీశైలం, రామేశ్వరం వైపు ఫిబ్రవరి 14 నుండి 17 వరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని డిపో మేనేజర్ తెలిపారు. 30 మంది ప్రయాణికులు ఉన్నచో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయబడుతుందని పేర్కొన్నారు.

# సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై అవగాహన




**కడ్తాల్, ఫిబ్రవరి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫలక్ నుమా, ఎన్ఎస్ఎస్ క్యాంప్ లో భాగంగా శనివారం ఐదో రోజు కడ్తాల్ మండల కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ క్రైమ్ వంటి అంశాల మీద కడ్తాల్ స్థానిక పోలీస్ ల మరియు ట్రాఫిక్ పోలీస్ ల ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ ప్రజల సహకారంతోనే ట్రాఫిక్ ప్రమాదాలు, సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు తగ్గుతాయని మహిళలు--పిల్లల భద్రత -- వేధింపులు, హరాస్మెంట్, సైబర్ బులియింగ్ వంటి సందర్భాల్లో వెంటనే డయల్ 100 / 1091 కి ఫిర్యాదు చేయాలని, ఓటీపీ, బ్యాంక్ వివరాలు, తెలియని లింకులు ఎవరికీ ఇవ్వకూడదని, ఏ అనుమానాస్పద కార్యకలాపం జరిగిన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని,మద్యం సేవించి డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి ప్రమాదకర చర్యలు తప్పించాలనిపోలీసులు తెలిపారు. అనంతరం కర్తాల్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్య పరచడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ సందర్శించి ఎస్సై వర శివప్రసాద్ ని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిటీ 1,2,3 ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. బాబు రావు, డా. శశికళ, డా. సరిత రాణి మరియు హెడ్ కానిస్టేబుల్ రాములు, ట్రాఫిక్ పోలీస్ ఇంచార్జ్ బీమా రాజు, కానిస్టేబుల్ ,విద్యార్ధులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే అమలు చేయాలి

**తెలంగాణ హై కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్**




**ఆమనగల్లు, ఫిబ్రవరి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే అమలు చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కోర్టులో శనివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ , రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి కార్తీక్ బశెట్టి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హయత్ నగర్, ఇబ్రహీంపట్నం, చేవెళ్ల, రాజేంద్రనగర్, షాద్- నగర్, ఆమనగల్లు, సిటీ సివిల్ కోర్టు మరియు మహబూబ్ నగర్ బార్ అసోసియేషన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొని న్యాయవాది స్వప్న పై జరిగిన ఘోరమైన దాడి మరియు హత్యను సభ్యులందరూ ఖండించారు. "అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్" ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్ల సమన్వయంతో అడ్వకేట్స్" ప్రొటెక్షన్ యాక్ట్ సాధన" కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు కోసం భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడానికి మరొక కీలక సమావేశం నిర్వహించనున్నారని ఆయన తెలిపారు.

## రాయలగండి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ నాయకుల విజ్ఞప్తి



**వెల్దండ, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గుండాల గ్రామంలోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ నాయకులు ఆలయ ఈవోను కోరారు. గతంలో జరిగిన ప్రమాదం పునరావృతం కాకుండా కోనేరు వద్ద గజ ఈతగాళ్లను, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు, ట్రాఫిక్ నియంత్రణ, లైటింగ్ వంటి సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కోనేరులోని వ్యర్థాలను తొలగించి నీటి శుద్ధి కోసం శానిటేషన్ చేయాలని కూడా సూచించారు.

# శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్.**




**దేవరకొండ ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
ప్రతి ఒక్కరూ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసియస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పల్లా శ్రీకాంత్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, సంకు కొండల్ రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి, వాజిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అశోక్ కుమార్‌కు ఘన సత్కారం



**షాద్‌నగర్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
9వ వార్డు బీజేపీ కౌన్సిలర్ ప్యాట అశోక్ కుమార్ గెలుపొందిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కార్యాలయంలో ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అశోక్ కుమార్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిని షాలువాతో సన్మానించారు. అలాగే తన విజయానికి కృషి చేసిన బీజేపీ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, అప్పోజు విజయ్ బాస్కర్, కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు అల్లం అనిల్ కుమార్ గౌడ్‌లను కూడా సన్మానించారు.

## రాయలగండి బ్రహ్మోత్సవాలకు రావాలంటూ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌కు ఆహ్వానం



**పదర, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పదర మండల పరిధిలోని జ్యోతి నాయక్ తండ గ్రామ పంచాయితీ రాయలగండి శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 21 నుండి 25 వరకు వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను జాతర ఉత్సవాలకు రావలసిందిగా కమిటీ నిర్వాహకులు ఆహ్వానించారు. బ్రహ్మోత్సవాల్లో 22న స్వామివారి కళ్యాణం, ఆటల పోటీలు, వాలీబాల్, కోలాటం నిర్వహించబడతాయి. 23న రాత్రి ప్రభలతో పాటు గుంటూరు వారిచే పల్నాటి యుద్ధం నాటిక ప్రదర్శించబడనుంది. ఈ ఉత్సవాలు గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి. ఈ కార్యక్రమంలో కుంద మల్లికార్జున్, అనిల్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## మున్సిపల్ లో రెండుసార్లు గెలిచినా పందిరి గీత



**చిట్యాల ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చిట్యాల గ్రామం నుండి మున్సిపాలిటీ ఏర్పడి రెండు సార్లు ఎన్నికలు జరుగాయి. మొదట 2019 మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డ్ జనరల్ మహిళా రిజర్వ్ కావడంతో పందిరి గీతా రమేష్ పోటి చేసి విజయం సాధించారు. ఫిబ్రవరి 11 వ తేదిన జరిగిన ఎన్నికల్లో 12 వ వార్డు జనరల్ మహిళ రిజర్వ్ కావడంతో కాంగ్రెస్ పార్టీ నుండి పోటి చేసి విజయం సాదించారు. మున్సిపల్ లో రెండు సార్లు అవకాశం దక్కడంతో పాటు మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళా రిజర్వ్ కావడంతో ఎన్నికలకు ముందు జరిగిన ఒప్పందంలో భాగంగా పందిరి గీతా చైర్మన్ అభ్యర్థిగా నిలవనుంది. చైర్మన్ పదవి ఎవరు అనే అంశం పై ఎమ్మెల్యే ఎన్నికలకు ముందే జనరల్ కేటగిరికి చెందిన అభ్యర్థులతో మాట్లాడి ఒక ఒప్పందానికి రావడంతో చైర్మన్ అభ్యర్థి ఎన్నిక ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉంది.

# ఫరూఖ్‌నగర్ రామేశ్వరం రామలింగేశ్వర స్వామి దేవస్థానం

- ఆధ్యాత్మిక నిలయం





**షాద్‌నగర్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండల రామేశ్వరం గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పురాతన ఆలయం భక్తుల కోర్కెలను తీర్చే శైవక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు వనవాస సమయంలో ఈ ప్రాంతానికి విచ్చేసి శివలింగాన్ని ప్రతిష్ఠించి అర్చించినట్లు భక్తుల విశ్వాసం. అందుకే ఈ గ్రామానికి రామేశ్వరం, స్వామికి రామలింగేశ్వరుడు అనే పేరు స్థిరపడింది.పట్టణ కోలాహలానికి దూరంగా ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా కొలువై ఉన్న ఈ ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోంది. ఆలయ ప్రాంగణంలోని పవిత్ర కోనేరు భక్తుల మనసుకు శాంతి ప్రసాదిస్తోంది. ప్రతి ఏటా మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడ జాతర అత్యంత వైభవంగా జరుగుతుంది. షాద్‌నగర్ నియోజకవర్గం మాత్రమే కాకుండా హైదరాబాద్, మహబూబ్‌నగర్, ఇతర జిల్లాల నుండి కూడా వేలాది భక్తులు తరలివస్తారు.భక్తులు రామలింగేశ్వర స్వామిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగి మనశ్శాంతి కలుగుతుందని విశ్వసిస్తున్నారు. ఈ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని భక్తుల ఆకాంక్ష.




# పుల్వామా అమరులకు నివాళ్లు అర్పించిన బీజేపీ శ్రేణులు



**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన సైనికులకు బొమ్మకల్ 6వ డివిజన్ బీజేపీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వీరజవాన్ల త్యాగాలను స్మరించారు.





# అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం - సిద్ధార్థ భరోసా



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన బీఆర్ఎస్ అభ్యర్థులను యువనేత సిద్ధార్థ శనివారం పరామర్శించారు. అభ్యర్థుల నివాసాలకు వెళ్లి వారిలో ధైర్యాన్ని నింపుతూ, "ఎన్నికల్లో గెలుపోటములు సహజం. అధైర్యపడొద్దు, పార్టీ అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు.పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పనిచేయడం బీఆర్ఎస్ కార్యకర్తల తత్వమని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాలు అనుకూలంగా రాకపోయినా ప్రజలతో మమేకమై వారి నమ్మకాన్ని మళ్లీ గెలుచుకోవచ్చని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, బైరం సంపత్, పల్నాటి జానకి రెడ్డి, అంజి, బూర సైదులు, క్రాంతి, తుమ్మల ఫణి కుమార్, ఎం.డి షోయబ్, కాతోజు వినోద్ కుమార్, రమావత్ వినోద్ నాయక్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి వేడుకలకు ఆలయాల ముస్తాబు


రాములపల్లి లోని నాగలింగేశ్వర ఆలయం


ధూళికట్టలోని కాకతీయులనాటి శివ ఆలయం


ఎలిగేడు మండల కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర ఆలయం

**ఎలిగేడు, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలిగేడు మండలంలోని రాములపల్లి శ్రీ నాగలింగేశ్వర ఆలయం, ఎలిగేడు భవాని రామలింగేశ్వర ఆలయం, ధూళికట్ట శివాలయాలను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించారు.వేడుకలకు వచ్చే భక్తుల కోసం త్రాగునీరు, నీడ వంటి సౌకర్యాలను నిర్వాహకులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని నిర్వాహకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# మహా శివరాత్రి కి శివాలయ ముస్తాబు





**ఇబ్రహింపట్నం, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )** యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామంలోని ఉన్న విరన్న గుట్ట పై ఉన్న పురాతన శివాలయం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, ఉప సర్పంచ్ దేండీ మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు , గ్రామ పెద్దలు కాలకొండ బీరప్ప , మాజీ వార్డు సభ్యులు జమ్మా మహేందర్ , దెంది సురేందర్ రెడ్డి, గ్రామ యువకుల తో కలసి దేవాలయం వద్ద భక్తులకు అని రకాల ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా ముగిసిన సీఎం కప్ పోటీలు






**హుస్నాబాద్ /కరీంనగర్ , ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** సిద్దిపేట జిల్లా స్థాయి సీఎం కప్ 2వ ఎడిషన్ కబడ్డీ పోటీల్లో హుస్నాబాద్ పురుషుల జట్టు ఫైనల్ మ్యాచ్‌లో గజ్వేల్ జట్టుపై విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. విజేతలకు ఛాంపియన్‌షిప్ కప్‌ను జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ జంగపల్లి వెంకట నర్సయ్య, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ సౌందర్య, సీనియర్ పిడి పాతూరి సుజాత పాల్గొన్నారు. జట్టుకు మేనేజర్‌గా రాజేష్, కోచ్‌గా కృష్ణ వ్యవహరించినట్లు పిడి ఆర్ శ్రీనివాస్ తెలిపారు.కరీంనగర్ జిల్లా స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ రెండు రోజులపాటు అంబేద్కర్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్‌లో వివిధ క్రీడాంశాలతో విజయవంతంగా ముగిసింది. గెలుపొందిన విజేతలకు ట్రోఫీలతో పాటు పథకాలు అందజేశారు.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల్లో హ్యాండ్‌బాల్ బాలుర విభాగంలో రామడుగు మండలం మొదటి స్థానం సాధించింది. కబడ్డీ మహిళా విభాగంలో కరీంనగర్ జట్టు విజయం సాధించగా, కోకో మహిళా విభాగంలో చొప్పదండి జట్టు మొదటి స్థానం పొందింది.జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ఫిబ్రవరి 17 నుండి 23 వరకు వివిధ జిల్లాల్లో పాల్గొననున్నారు. కరీంనగర్ జిల్లా రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలవాలని డివైఎస్ఓ బి. శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌పేట సంఘం జిల్లా అధ్యక్షుడు బాబు శ్రీనివాస్, కార్యదర్శి అంతటి శంకరయ్య, టీజీపేట కార్యదర్శి చిరుత శ్రీనివాస్, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పురాతన శివాలయం పునః నిర్మాణం కోసం 10 వేలు విరాళం



**యాచారం ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** పురాతన శివాలయం పునః నిర్మాణం కోసం నక్కర్త మేడిపల్లి గ్రామ పంచాయితీ మాజీ వార్డు సభ్యులు జమ్మ మహేందర్ రూ .10 వేలు దేవాలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ... దేవాలయాల పునఃనిర్మాణానికి విరాళాలు ఇవ్వడం గొప్ప పుణ్యకార్యం. దేవాలయం పునః నిర్మాణం కోసం ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలను అందించాలని, వీరభద్ర స్వామి , మహా శివుని ఆశీస్సులు అందరి పై ఉండాలని అన్నారు.

# జీవో నం25 సవరించాలంటూ తపస్ రాష్ట్ర నాయకుల డిమాండ్




**రంగారెడ్డి, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తపస్ రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం ఎల్బీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వోడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ జీవో నం: 25ను ప్రభుత్వం సవరించాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు మూతపడకుండా చూడాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు.తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కపల్లి పెంటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, పిఆర్సి మరియు డిఏల మంజూరుకు త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర సంఘటన కార్యదర్శి కానుగంటి హనుమంతరావు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సమాజం ఆలోచించే రోజులు రావాలని, ప్రభుత్వం ప్రకటించే నూతన ఆరోగ్య పథకం ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పూర్తిగా ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా మోర లక్ష్మణ్, జిల్లా మహిళ కన్వీనర్‌గా వనం సుమరంజిత, కోశాధికారిగా దూత కృష్ణతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాద్యులు శ్రీహరి కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, విద్యావతి, యుగంధర్ రెడ్డి, రాజి రెడ్డి, మహేష్ కుమార్, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తపస్ సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివి




**కర్నూలు ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివి అని జాతీయ ఎస్సి ఎస్టి ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు రెడ్డిపోగు రాజ్ కుమార్ అన్నారు. శనివారం దామోదరం సంజీవయ్య 105 వ జయంతి ఉత్సవాలలో భాగంగా కలెక్టరేట్ లోని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ నుండి నంద్యాల చెక్పోస్ట్ సర్కిల్ లో గల దామోదరం సంజీవయ్య విగ్రహానికి జాయింట్ కలెక్టర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేసే గల్లి నుండి ఢిల్లీ దాకా తన ప్రతిభను కనపరిచారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసి, వారికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉన్నత అధికారులు,ప్రజా సంఘ నాయకులు,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పడ్డ వైట్ పౌడర్
## దుమ్ము, ధూళితో అవస్థలు పడ్డ వాహనదారులు



**బనగానపల్లె, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండలంలోని మీరాపురం మెట్ట నుండి బనగానపల్లె పట్టణం వరకు ఆర్‌డబి రోడ్డుపై వైట్ పౌడర్ పడడంతో వాహనదారులు దుమ్ము, దూళితో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వైట్ పౌడర్ ను ట్రాక్టర్ , టిప్పర్లలో తరలించే సమయంలో రోడ్డుపై పడింది. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలో వెళ్లే ప్రయాణికులు దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనదారులలో వైట్ పౌడర్ ను తరలించే సమయంలో జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఆర్ అండ్ బి రోడ్డుపై మీరాపురం మెట్ట నుండి బనగానపల్లె ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ రోడ్డు వరకు వైట్ పౌడర్ పడింది. ఆ రోడ్డులో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ఆటో డ్రైవర్లు ప్రయాణికులు ఇతర వాహనదారులు వైట్ పౌడర్ దుమ్ముకు కళ్ళలో పడడం దుమ్ముకు ఇతర వాహనాలు కనిపించక ఇబ్బందులు పడ్డారు. వాహనాల్లో తరలించే వైట్ పౌడర్, ఎర్ర మట్టి, ఇతర వేస్టేజ్ తరలించే వాహనదారులు రోడ్డుపై పడకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ద్విచక్ర ఆటో వాహనదారులు కోరారు .

# ఘనంగా ముగిసిన శ్రీకృష్ణ అష్టంగా యోగ శిక్షణ




**పెద్దపల్లి, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీకృష్ణ అష్టంగా యోగ శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది. గత 11 రోజులుగా ఉదయం, సాయంత్రం రెండు బ్యాచుల వారీగా యోగాభ్యాసకులకు ఆచార్య శ్రీ కోటి కళింగరాజు శిక్షణ అందించారు. శనివారం ఉదయం ముగింపు సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించగా, అంతకుముందు జూలపల్లి, అబ్బాపూర్ వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి ఆరోగ్య మహాభాగ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. యోగాభ్యాసకులు గురువును సన్మానించి దక్షిణ సమర్పించారు. ఈ సందర్భంగా కోటి కళింగరాజు మాట్లాడుతూ యోగా సాధకులు పొందిన శిక్షణను నిత్యజీవితంలో ఆచరిస్తే భావి జీవితం బంగారు బాటలు వేసుకుంటుందని అన్నారు. ఆధునిక ఉరుకులు పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతత కోసం అష్టాంగ యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జ్ఞానంతో కూడిన ఆరోగ్య ప్రయోజనాలున్న అమృత ఆహారాన్ని తీసుకుని ఉత్తమ కర్మలను చేసి మోక్షం పొందాలని సూచించారు.ముగింపు సందర్భంగా 26 రకాల ప్రసాదాలు, నైవేద్యాలు స్వీకరించారు. ఫిబ్రవరి 22న నాలుగవ అభ్యాసన శిబిరం ప్రారంభమవుతుందని, ప్రజలందరూ వినియోగించుకొని ఆరోగ్యంగా, చింతలేని జీవితం గడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అమరగాని మమత--ప్రదీప్ కుమార్, ఎలిగేటి శ్రీనివాస్, కనపర్తి రాజేందర్, అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశం, శ్రీకర్, కచ్చు కొమురయ్య, పసునూటి శ్రీనివాస్, కొప్పుల మహేష్, పెద్దోళ్ల ఐలయ్య, దేవసాని శ్రీనివాస్, నగునూరి సురేష్, ముత్యాల వేణు, వొళ్ళజి శ్రీనివాస్ తో పాటు భారీ సంఖ్యలో యోగా సాధకులు పాల్గొన్నారు.

# ప్రేమ తత్వంతో జీవించడం ఉత్తమం

**- సాదనాల వెంకట స్వామి**



**కరీంనగర్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మనిషిని ప్రేమించడం, ప్రేమ తత్వంతో జీవించడం ఉత్తమమని, ప్రపంచాన్ని నడిపించేది ప్రేమ తత్వమేనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నంది అవార్డు గ్రహీత సాదనాల వెంకట స్వామి నాయుడు అన్నారు.ఫిబ్రవరి 14న కరీంనగర్ గణాంక భవన్‌లో భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కసిరెడ్డి జలంధర్ రెడ్డి రచించిన ప్రేమ రాగాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కవిత్వంలో సంయోగ--వియోగాలు, విరహవేదన అద్భుతంగా ప్రతిబింబించాయని, లయబద్ధంగా శృతి శుద్ధితో రాసిన కవితలు పాఠకుల హృదయాలను తాకుతాయని అభినందించారు.ప్రత్యేక అతిథిగా పాల్గొన్న లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల సహాయ ఆచార్యుడు తన్నీరు సురేష్ మాట్లాడుతూ ప్రేమ రాగాలు కవితలు గోదావరి ప్రవాహంలా సాగాయని, భావాలు అందరి జీవితాలకు దగ్గరగా ఉన్నాయని అన్నారు. 83 ఏళ్ల వయసులో ప్రణయ కవిత్వం రాయడం ప్రశంసించదగిన అంశమని పేర్కొన్నారు. తెరవే రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూకట్ల తిరుపతి మాట్లాడుతూ ప్రేమ మానసికమైనది, ప్రేమ లేని జీవితం ఉండదని, ప్రేమించబడటం ఒక వరమని అన్నారు. ఎల్లటి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రచయిత తనలోని భావాలను అద్భుతమైన కవితలుగా మలచారని అభినందించారు. అన్నాడి గజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రణయ కవిత్వానికి వయసుకు సంబంధం లేదని, చక్కని పదబంధాలతో కూర్చిన కవితల సమాహారమే ప్రేమ రాగాలు అని అన్నారు.ఈ సభలో తెరవే ప్రధాన కార్యదర్శి దామరకుంట శంకరయ్య ఆహ్వానంతో అన్నవరం దేవేందర్, జి. కాళిదాసు, నాగమల్ల పున్నంచందర్, పెంచాల రంగారావు, బొమ్మకంటి కిషన్, సింగిరెడ్డి రాజిరెడ్డి, గుండు రమణయ్య, జనగాని యుగంధర్, విలాసాగరం రవీందర్, రాము, ఇటిక్యాల కాడె శంకరయ్య, కసిరెడ్డి శ్రీధర్ రెడ్డి, నలమాసు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సివికే ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్




**అచ్చంపేట, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని రాజీవ్--ఎన్టీఆర్ స్టేడియంలో వారం రోజులపాటు విజయవంతంగా జరిగిన సివికే ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది.ఫైనల్ మ్యాచ్‌లో మెరుగు రమేష్ రెడ్డి అన్నారం జట్టు విజయం సాధించి ప్రథమ బహుమతిని అందుకుంది. ఐదు లక్షల రూపాయల నగదు బహుమతి, షీల్డ్‌ను అందజేశారు. రెండవ బహుమతిని బళ్లారి జట్టు గెలుచుకుని మూడు లక్షల రూపాయల నగదు బహుమతి, షీల్డ్‌ను అందుకుంది. విజేతలకు బహుమతులను ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల ప్రాంతంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ, క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం తమ లక్ష్యమని తెలిపారు. అచ్చంపేట పట్టణంలో సివికే ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ మూడవ సీజన్ విజయవంతంగా కొనసాగిందని, టోర్నమెంట్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మొదటి బహుమతి స్పాన్సర్ చేసిన ఉండపల్లి జలంధర్ రెడ్డి, నిర్వాహకులు, మేనేజ్మెంట్ కృషి వల్ల టోర్నమెంట్ విజయవంతంగా సాగిందని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, అనూష ప్రాజెక్టు అధినేత ఉండపల్లి జలంధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, కటకం రఘు, మాజీ ఎంపీపీ రామనాథం, చంద్రమోహన్, టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో గ్రామ గ్రామాన గ్రంథాలయాల అవసరం

**నల్లగొండ, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం అత్యవసరమని మేధావులు, రచయితలు, సాహిత్యకారులు అభిప్రాయపడ్డారు. నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ గ్రంథాలయ సంఘం, కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఒకరోజు సదస్సులో ఈ అంశంపై చర్చ జరిగింది. గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆచార్య లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రామాల్లో వసూలు చేస్తున్న గ్రంథాలయ పన్నును తప్పనిసరిగా గ్రంథాలయాలకే కేటాయించాలని, ప్రభుత్వాలు గ్రామ గ్రామాన గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్వచ్ఛందంగా గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. డాక్టర్ గోనా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారం లేకుండా గ్రంథాలయాలు స్థాపించడం సాధ్యం కాదని, కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ తరపున సహకారం అందిస్తామని తెలిపారు. ఆచార్య బెల్లి యాదయ్య వీధి వీధినా, కమ్యూనిటీ స్థాయిలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు.డాక్టర్ రవికుమార్ చేగోని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం చైతన్యవంతమైనదని, స్వాతంత్ర్యానికి ముందే ఇక్కడ గ్రంథాలయాలు ఏర్పడ్డాయని గుర్తుచేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020లో చదివే అలవాటు పెంపొందించడంపై దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. డాక్టర్ రాజారాం మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి పుస్తక పఠనాన్ని పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కవి మూనాస వెంకట్, సుధారాణి, బైరెడ్డి కృష్ణారెడ్డి, మే రెడ్డి యాదగిరి రెడ్డి, ఎలికట్ట శంకర్, డాక్టర్ హస్సేనా, డాక్టర్ దుర్గాప్రసాద్, అంబటి వెంకన్న, కస్తూరి ప్రభాకర్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వట్టికూటి వెంకటేశ్వర్లు, పగడాల నరేందర్, డాక్టర్ లక్పతి, మోత్కూరు శ్రీనివాస్, పడిశాల నాగరాజు, బుచ్చిరాములు, రాజగౌడ్, పల్లె సతీష్, డాక్టర్ బేబీ కుంజ, భావన ఋషి, రచయితలు, కవులు, కళాకారులు, గ్రంథపాలకులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# బిజినెస్

## రూపాయి నాణెం తయారీకి ఎంత ఖర్చు అవుతుందో తెలుసా..?

**దాని ధర కంటే ఎక్కువ.. ఎంతంటే..**




మన దేశంలో రూ.1, రూ.2, రూ.5. రూ.10, రూ.20 కాయిన్స్ ప్రస్తుతం చలామణిలో ఉన్న విషయం తెలిసిందే. గతంలో పైసల నాణెలు కూడా ఉండగా.. ఇప్పుడు అవి చలామణిలో ఉండటం లేదు. కానీ రూపాయి మనందరం వాడుతూ ఉంటాం. కిరాణా షాపులో వస్తువుల కొనుగోలు లేదా బస్సులో టికెట్ కోసం రూపాయి యూజ్ చేస్తూ ఉంటాం. అయితే రూపాయి తయారు చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో మీకు తెలిస్తే ఆశ్చర్యపోతారు ఒక్క రూపాయి కాయిన్ తయారు చేయడానికి దాని విలువ కంటే ఎక్కువ ఖర్చవుతుంది. అవును.. మీరు విన్నది నిజమే. ఒక్క రూపాయి కాయిన్ ముద్రణకు రూ.1.11 ఖర్చవుతుంది. అంటే ప్రభుత్వానికి అదనంగా రూ.1పై 11 పైసలు ఎక్కువ భరిస్తుంది. అయినా ప్రభుత్వం ఆ నాణేలను తయారుచేయడం వెనుక ఒక కారణం ఉంది.కరెన్సీ నోటు 5 ఏళ్ల మాత్రమే బాగుంటుంది. ఆ తర్వాత చినిగిపోయే అవకాశముంటుంది. కానీ కాయిన్ 100 ఏళ్ల వరకు చెక్కు చెదరదు. ఒకవేళ కాయిన్స్ పాడైపోయినా లోహాన్ని కలిగింది కొత్త నాణెలను తయారుచేయవచ్చు. అందుకే నష్టమైనా కాయిన్స్‌ను తయారుచేస్తున్నారు.ఇక చిల్లల సమస్య రాకుండా ఉండటానికి కూడా రూ.1 కాయిన్‌ను తయారుచేస్తున్నారు. రూ.5 నాణెం తయారీకి రూ.3.69 పైసలు, రూ.10 నాణెంకు రూ.5.54 పైసలు ఖర్చు చేస్తున్నారు. ఇక కరెన్సీ నోట్ల తయారీ విషయానికొస్తే.. రూ.10 నోటుకు 96 పైసలు, రూ.100 నోటుకు రూ.1.77 పైసలు, రూ.500 నోటుకు రూ.2.29 పైసల ఖర్చవుతుంది.భారత ప్రభుత్వ మెంట్‌లలో కరెన్సీని తయారుచేస్తారు. హైదరాబాద్, ముంబై, కోల్‌కత్తా, నోయిడాలో ఈ మింట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఫెర్రిటిక్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో నాణెలను తయారుచేస్తున్నారు. రూపాయి నాణెం తయారీకి అదనపు ఖర్చు అవుతున్నప్పటికీ.. మిగతా నాణెల తయారీలో ఆ నష్టం భర్తీ అవుతుంది


## భారీగా తగ్గిన వెండి ధర.. మరి బంగారం గురించి తెలిస్తే షాకవుతారు!

భారీగా దిగి వచ్చిన బంగారం ధరలు ఒక్కసారిగా మళ్లీ షాకిచ్చాయి. శనివారం భారీగా ఎగబాకింది. ఇప్పటికే రికార్డు స్థాయిలో దూసుకుపోగా, గత రెండు రోజుల నుంచి దిగి వస్తోందికానీ ఉన్నట్టుండి శనివారం మాత్రం భారీగా ఎగబాకింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 1970 రూపాయలు పెరిగింది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై ఏకంగా 1800 వరకు పెరిగింది. పెరిగిన తర్వాత 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,57,750 ఉంది. అంతకు ముందు దీని ధర రూ.1,55,780 ఉండేది.ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర పెరిగిన తర్వాత రూ.1,44,600 వద్ద ట్రేడవుతోంది. అదే అంతకు ముందు ధర అంటే పెరగకముందు రూ.1,42,800 వద్ద ఉండేది.ఇక వెండి విషయానికొస్తే.. బంగారం ధర పెరిగితే వెండి మాత్రం భారీగా తగ్గుముఖం పట్టింది. పరుగులు పెడుతున్న వెండి రెండు రోజుల నుంచి భారీగా దిగి వస్తోంది. నిన్న ఒక్కసారిగా రూ.15,000 దిగి రాగా, ప్రస్తుతం 5000 రూపాయల వరకు దిగి వచ్చింది. ప్రస్తుతం తగ్గిన తర్వాత వెండి ధర కిలోకు రూ.2,75,000 వద్ద ట్రేడవుతోంది.




## భారీగా నష్టపోతున్న ఐటీ షేర్లు..

### తీవ్ర ఒత్తిడిలో దేశీయ సూచీలు..



ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో ఐటీ రంగం తీవ్ర పోటీ ఎదుర్కొంటుందంటూ విడుదలైన రిపోర్ట్ ప్రతికూలంగా మారింది. ఈ రిపోర్ట్‌తో ఐటీ సెక్టార్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఐటీ రంగంలోని హెవీ వెయిట్ షేర్లలో అమ్మకాలు ఓవరాల్‌గా స్టాక్ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాల్లో కదలాడుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ కూడా భారీ నష్టాల్లో ఉందిగత సెషన్ ముగింపు (83,674)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం దాదాపు 700 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత కిందకు వెళ్లింది. ఏ దశలోనూ లాభాల్లోకి రాలేదు. ఐటీ సెక్టర్ ఒక శాతానికి పైగా నష్టపోయింది. ప్రస్తుతం ఉదయం 10:15 గంటల సమయంలో సెన్సెక్స్ 876 పాయింట్ల నష్టంతో 82,798 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 286 పాయింట్ల నష్టంతో 25,520 వద్ద కదలాడుతోంది . సెన్సెక్స్, నిఫ్టీ సూచీల్లో మ్యాక్స్ ఫైనాన్సియల్స్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్, భారత్ ఫోర్జ్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి (ఒష్ఘుతీవ ఝుతీనెవ్ అవషం). ముత్తూట్ ఫైనాన్స్, కేపీఐటీ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టాటా టెక్, హిందోల్కా మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1245 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 339 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 90.68గా ఉంది.

## మర్క్‌రమ్ కెప్టెన్ ఇన్నింగ్స్.. ప్రపంచకప్‌లో సఫారీల హ్యాట్రిక్..!




గత సీజన్ రన్నరప్ దక్షిణాఫ్రికా ఈసారి దుమ్మురేపుతోంది. తమ ఆటకు తిరుగులేదని చాటుతూ లీగ్ దశలో బలమైన న్యూజిలాండ్‌ను చిత్తు చేసి హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. భారీ ఛేదనలో కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్(86 నాటౌట్) అర్ధ శతకంతో కదం తొక్కగా.. కివీస్‌పై 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. అంతకుముందు మార్కో యాన్సెన్(4-40) సంచలన స్పెల్‌తో రెండొందలకు పైగా కొట్టేలా కనిపించిన బ్లాక్ క్యాప్స్‌ను 175కే కట్టడి చేసింది ప్రొటీస్ జట్టు. వరుసగా మూడో విక్టరీతో సూపర్ -8కు చేరువైంది మర్క్‌రమ్ బృందం.పొట్టి ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా జోరు కొనసాగుతోంది. తొలి రెండు మ్యాచుల్లో అలవోకగా గెలుపొందిన సఫారీ జట్టు ఈసారి ఫేవరెట్ న్యూజిలాండ్‌ను మట్టికరిపించింది. ప్రత్యర్థి నిర్దేశించిన భారీ ఛేదనలో కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్(86 నాటౌట్) తొలి ఓవర్ నుంచే దంచేశాడు. క్వింటన్ డికాక్(20) , రియాన్ రికెల్టన్(21)తో కలిసి కివీస్ బౌల్లను చెడుగుడు ఆడుకున్న మర్క్‌రమ్ అర్ధశతకంతో జట్టును విజయ తీరాలకు చేర్చాడు. పెర్గూసన్ వేసిన 18వ ఓవర్ మొదటి బంతినే డేవిడ్ మిల్లర్(24 నాటౌట్) సిక్సర్‌గా మలచగా 7 వికెట్ల తేడాతో ప్రొటిస్ టీమ్ జయభేరి మోగించింది.


**చాప్‌మన్, మిచెల్ దూకుడు..**

అహ్మదాబాద్‌లో దక్షిణాఫ్రికా బౌలర్లు న్యూజిలాండ్‌ను అద్భుతంగా కట్టడి చేశారు. భీకర ఫామ్‌లో ఉన్న కివీస్ ఓపెనర్లను పడగొట్టిన మార్కో యాన్సెన్(4-40).. ప్రత్యర్థిని పవర్ ప్లేలోనే కష్టాల్లోకి నెట్టాడు. ఒత్తిడిలోనూ సాధికారిక ఇన్నింగ్స్‌తో చెలరేగిన మార్కో చాప్‌మన్(48) స్కోర్‌బోర్డును ఉరికించాడు. డారిల్ మిచెల్(32)తో 74 రన్స్ జోడించిన చాప్‌మన్.. ఆఖర్లో జేమ్స్ నీషమ్(23 నాటౌట్)ల మెరుపులతో బ్లాక్ క్యాప్స్ 175 పరుగుల చేసింది.

# స్పోర్ట్స్

## దమ్ముంటే అభిషేక్ శర్మను ఆడించండి'

**సూర్యకు పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా సవాల్!**




టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఆదివారం కొలంబో వేదికగా జరగనున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందు మైండ్ గేమ్స్ మొదలయ్యాయి. పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా, టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు ఓ ఆసక్తికరమైన సవాల్ విసిరారు. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ గత నమీబియా మ్యాచ్‌కు ముందు కడుపులో నొప్పి కారణంగా దూరమైన సంగతి తెలిసిందే. అయితే పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘా మాత్రం అభిషేక్ కోలుకోవాలని, అతను భారత్ తుది జట్టులో ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించాడు. "అభిషేక్ శర్మ రేపటి మ్యాచ్ ఆడాలని నేను కోరుకుంటున్నాను. అతను త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. మేము అత్యుత్తమ ఆటగాళ్లతోనే పోటీ పడాలనుకుంటున్నాము" అని పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా మీడియా సమావేశంలో పేర్కొన్నాడు.గత ఆసియా కప్‌లో పహల్గాం దాడికి నిరసనగా భారత జట్టు పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే. ఇది అప్పట్లో పెద్ద వివాదానికి దారితీసింది. దీనిపై స్పందిస్తూ సల్మాన్ ఆఘా.. "రేపటి మ్యాచ్‌లో క్రీడా స్ఫూర్తి కనిపిస్తుందని ఆశిస్తున్నాను" అని వ్యాఖ్యానించాడు. అయితే మరి పాక్ జట్టు షేక్ హ్యాండ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందా? అని అడగ్గా.. "అది రేపు తెలుస్తుంది" అంటూ దాటవేశాడు.పాక్ బౌలర్ ఉస్మాన్ తారిఖ్ విభిన్నమైన బౌలింగ్ యాక్షన్ ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. అతని బౌలింగ్ యాక్షన్ అక్రమమని వార్తలు వస్తున్న నేపథ్యంలో పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా అతనికి మద్దతుగా నిలిచాడు. "అతని యాక్షన్ ఇప్పటికే రెండుసార్లు క్లియర్ అయ్యింది. మీడియా అనవసరంగా హైప్ చేస్తోంది. యాక్షన్ క్లియర్ అయినప్పుడు ఇక చర్చ ఎందుకు?" అని సల్మాన్ ప్రశ్నించాడు. ఉస్మాన్ తారిఖ్ తన వింత యాక్షన్‌తో భారత బ్యాటర్లను ఇబ్బంది పెడతాడని భావిస్తున్నారు.

## నేడు కొలంబోలో పాక్ తో ఇండియా మ్యాచ్

### సమాలోచనలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నలుగురు కీలక ప్లేయర్లను బరిలోకి దిగే చాన్స్




2026 టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్‌తో జరిగే కీలక పోరుకు భారత జట్టు సిద్ధంగా ఉంది. ఈ బ్లాక్‌బస్టర్ మ్యాచ్ కోసం కోచ్ గౌతమ్ గంభీర్ ఓ మాస్టర్ ప్లాన్ రూపొందించాడు. ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఒకేసారి నలుగురు మ్యాచ్ విన్నింగ్ స్పిన్నర్లను రంగంలోకి దింపేందుకు సిద్ధమయ్యాడు. అంటే, ఫిబ్రవరి 15న కొలంబోలో జరిగే మ్యాచ్‌లో కోచ్ గౌతమ్ గంభీర్ తన స్పిన్ అస్త్రాలను పాకిస్థాన్ జట్టుపై ప్రయోగించేందుకు సిద్ధమయ్యాడు. భారత స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తిగా ఫిట్ గా ఉన్నాడు. జట్టులో చేరాడు. నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో సుందర్‌కు ఆడే అవకాశం రాలేదు. కానీ, కోచ్ గౌతమ్ గంభీర్ ఈ యువ స్పిన్ ఆల్ రౌండర్‌ను పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో నేరుగా బరిలోకి దించవచ్చని భావిస్తున్నారు. సుందర్ తన బౌలింగ్ తోనే కాదు, బ్యాటింగ్ ఆర్డర్‌లో భారీ షాట్లు కూడా కొట్టగలడు. ఇది మ్యాచ్‌లో కీలకం అవుతుంది.2026 టీ20 ప్రపంచ కప్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో భారత చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇవ్వలేదు. అయితే, కుల్దీప్ యాదవ్ ఆర్. ప్రేమదాస స్టేడియంలో పాకిస్థాన్‌పై ఆడే ఛాన్స్ ఉంది. పాకిస్తాన్‌తో జరిగిన 3 టీ20 మ్యాచ్‌ల్లో కుల్దీప్ 8 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో 6.58 ఎకానమీ రేటును కూడా కొనసాగించాడు. అందుకే కోచ్ గౌతమ్ గంభీర్ కుల్దీప్‌ను ఎలాగైనా ఆడించాలని కోరుకుంటాడు. గతంలో పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బంది పెట్టిన ఆర్. ప్రేమదాస పిచ్‌పై కుల్దీప్ యాదవ్ భారత్‌కు గేమ్ ఛేంజర్‌గా నిరూపించబడవచ్చు. భారత జట్టు వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ పాత్ర పాకిస్తాన్ పై చాలా ముఖ్యమైనది కానుంది. ఎందుకంటే, అక్షర్ తన ఎడమ చేతి వేలు స్పిన్ తో పాకిస్తాన్ ను ఇబ్బంది పెట్టడమే కాకుండా, బ్యాట్ తో భారీ ఇన్నింగ్స్ ఆడే సామర్థ్యం కూడా కలిగి ఉన్నాడు. పాకిస్థాన్‌తో జరిగే బిగ్ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ తన నాలుగు ఓవర్లలో వీలైనన్ని ఎక్కువ వికెట్లు తీయాలని లక్ష్యంగా పెట్టుకుంటాడు. కోచ్ గౌతమ్ గంభీర్ మాస్టర్ ప్లాన్ ప్రకారం, అక్షర్ ఈ ప్రయత్నంలో కీలక ఆటగాడు కావొచ్చు.కుడిచేతి వాటం మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి స్పిన్ చాలా మంది బ్యాట్స్‌మెన్‌లకు అర్థం కాదు. అయితే, స్పిన్-ఫ్రెండ్లీ ఆర్. ప్రేమదాస పిచ్‌పై, వరుణ్ మరింత ప్రమాదకరమైన బౌలర్‌గా మారవచ్చు. పాకిస్థాన్‌తో జరిగిన నాలుగు టీ20ఐలలో వరుణ్ కేవలం మూడు వికెట్లు మాత్రమే తీసుకున్నప్పటికీ, 2026 ప్రపంచ కప్‌లో తన గణాంకాలను మార్చుకోవాలని చూస్తున్నాడు. 2026లో భారతదేశం తరపున ఐదు మ్యాచ్‌ల్లో వరుణ్ ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ రేటు కేవలం 7.72 మాత్రమే.

......